


**గాంధీభవన్‌లో రాహుల్ జన్మదిన వేడుకలు**

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -96 శుక్రవారం 20 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దు

## బనకచర్ల ప్రాజెక్టు అంశంలో అభ్యంతరాలను వివరించాం

**కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసిన సిఎం రేవంత్, ఉత్తమ్**



**న్యూఢిల్లీ, జూన్19(జర్నలిస్ట్ వార్త):**
బనకచర్ల ప్రాజెక్టు అంశంలో తమకు ఉన్న అభ్యంతరాలను కేంద్రమంత్రికి వివరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు పట్ల తెలంగాణ ప్రజల్లో తెలంగాణ రైతుల పట్ల ఆందోళన ఉందని, గోదావరి కృష్ణ నుంచి 1500 టీఎంసీల వాటర్ తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఇస్తే దాని ద్వారా కోటిన్నర ఎకరాలకు నీళ్లు అందించగలుగుతామని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో సమావేశమయ్యారు. పోలవరం , బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. భేటీ ముగిసిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. బనకచర్ల లింక్ ప్రాజెక్టు చట్ట విరుద్ధమని చెప్పామని.. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర జలశక్తి మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. బనకచర్లపై త్వరలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహిస్తామని కేంద్రమంత్రి చెప్పారని, మిగతా 2లో...

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

**దేవాదుల ఏ బేసిన్ కింద ఉందో కూడా తెలీదా**
**బనకచర్లపై పక్కదోవ పట్టించేలా మాట్లాడుతారా**
**సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు**




## నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా




# కలిసి మాట్లాడుకుందాం

- ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం
- మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం?
- కొత్త ట్రైబ్యునల్‌వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- సముద్రంలోకలిసే నీళ్లు వాడుకుంటే అభ్యంతరం ఎందుకు
- అమరావతిలో మీడియా సమావేశంలో ఎపి సిఎం చంద్రబాబు






# తెలంగాణ రైజింగ్ భేష్

**సిఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీప్రధాని టోనీ బ్లెయిర్ ప్రశంసలు**
**ఢిల్లీలోలెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నతెలంగాణ, టిబిఐజీసి ప్రతినిధులు**

హైదరాబాద్: **జూన్19(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రైజింగ్-2047' విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో సిఎం రేవంత్‌రెడ్డి గురువారం సమావేశమయ్యారు. మిగతా 2లో...

## అమెరికా విద్యార్థి వీసాలు మళ్లీ షురూ..




**వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాల తనిఖీ తప్పనిసరి**
**తనిఖీల కోసం ప్రొఫైళ్లను 'పబ్లిక్' మోడ్‌లో ఉంచుకోవాలని సూచన**
**దేశ భద్రత దృష్ట్యా వ్యక్తుల పూర్తి పరిశీలనకే ఈ చర్య**
**మే నెలాఖరు నుంచి నిలిచిపోయిన వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్**

అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విదేశీ విద్యార్థులకు కీలక అప్‌డేట్. గత కొంతకాలంగా తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ ప్రక్రియను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. మిగతా 2లో...



## మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

**పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

2లో.

# సాగురంగంలో ఎఐ వినియోగం

**నెదర్లాండ్ దేశానికి చెందిన ఆరిక్వట్(ఎఆర్‌ఐక్యూటి) కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చేయూతతో రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఆధునికీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా గురువారం నెదర్లాండ్ దేశానికి చెందిన ఆరిక్వట్ (ఎఆర్‌ఐక్యూటి) కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రైతులకు ఒకేసారి సమాచారాన్ని అందించడం, రైతుల ఫిర్యాదులకు ఏఐ ఆధారంగా తక్షణ సూచనలు, సలహాలు ఇవ్వడం వంటి సేవలు అందించగలమని తెలిపారు. సీజనల్ గా పంటలకు వచ్చే చీడపీడలను మొబైల్ ఫోన్ కెమెరా ద్వారా స్కాన్ చేసి గుర్తించే టెక్నాలజీని తెలంగాణ రాష్ట్రంతో భాగస్వామ్యంగా తీసుకురావడానికి తాము ఆసక్తిగా ఉన్నట్లు వారు వెల్లడించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ నెదర్లాండ్ కంపెనీ ప్రతినిధుల సూచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఏఐ సాంకేతికతను వెరిఫై చేసిన తర్వాత ప్రభుత్వ పథకాలలో ఏవిధంగా వాటిని సమర్ధవంతంగా వినియోగించవచ్చనే అంశంపై అధ్యయనం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నా జోక్యం లేదు

**భారత్-పాక్ యుద్ధంపై మాట మార్చిన ట్రంప్**
**తానే యుద్ధాన్ని ఆపేశానంటూ తొలుత ట్రంప్ వ్యాఖ్యలు**
**పాక్ ఆర్మీ చీఫ్ తో వాషింగ్టన్‌లో ట్రంప్ ప్రత్యేక సమావేశం**
**మోదీ, మునీర్ సమయస్ఫూర్తితోనే అణు ముప్పు తప్పిందని ట్రంప్ కితాబు**

**జూన్19(జర్నలిస్ట్ వార్త):**
గత నెలలో భారత్, పాకిస్థాన్ మధ్య తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గంటల వ్యవధిలోనే తన వైఖరిని మార్చుకున్నారు. తొలుత తానే యుద్ధాన్ని ఆపేశానని ప్రకటించిన ఆయన, ఆ తర్వాత ఇరు దేశాలకు చెందిన ఇద్దరు తెలివైన వ్యక్తుల వల్లే అణు యుద్ధం తప్పిందని వ్యాఖ్యానించారు. అయితే, ఈ విషయంలో అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని భారత్ స్పష్టం చేసింది.

# కలిసి మాట్లాడుకుందాం

**జూన్19(జర్నలిస్ట్ వార్త):**
ఎవరూ ఎవరిపైనా పోరాడాల్సిన అవసరం లేదని, కూర్చుని మాట్లాడుకుంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం అమరావతి సచివాయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు.

కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఏపీ, తెలంగాణ ఎవరి శక్తి మేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందామని సూచించారు. గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, కృష్ణానదిలో మాత్రమే నీళ్లు తక్కువగా ఉన్నాయి. కొత్త




అథారిటీ ఎలా కేటాయిస్తే అలా తీసుకుందాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాను ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదని చంద్రబాబు అన్నారు. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంత వరకు సమంజసమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. గోదావరిలో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతి రాని ప్రాజెక్టులేనని చెప్పారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు : తెలంగాణ పై భాగంలో ఉందని, కింద ఉన్న ఏపీ నీళ్లు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. సముద్రంలో కలిసే నీళ్లు వాడుకుంటామంటే రాద్ధాంతాలు, అభ్యంతరాలు ఎందుకు అని అడిగారు. తెలంగాణలోనూ ప్రాజెక్టులు కట్టాలని, ప్రజలు, రైతులు అందరూ బాగుండాలని కోరుకుంటాను కానీ ప్రజా ప్రయోజనాల విషయంలో రాజకీయాలు చేయనని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా గొడవలు చేసి ప్రజలను మభ్యపెట్టొద్దని రెండు రాష్ట్రాల నాయకులకు చంద్రబాబు సూచించారు. బనకచర్లతో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు.కాగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు వెళతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి దీనిపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# బేసిన్ల మీద అవగాహన లేకుంటే ఎలా

## సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,**జూన్19(జర్నలిస్ట్ వార్త):**ఆంధ్రా జల దోపిడీని అడ్డుకుని.. తెలంగాణ పొలాలకు నీళ్లు పారియ్యమని, అక్రమ ప్రాజెక్టును ఆపమని అడిగితే.. అది చేతగాక అడ్డుఅదుపు లేకుండా అబద్దాల ప్రవాహాన్ని నిన్న సీఎం పారించే ప్రయత్నం చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అసలు విషయం మాట్లాడకుండా.. విషయాన్ని పక్కదోవ పట్టించారు. మా ఎంపీ రవిచంద్ర బాగా ఆర్యూ చేశారు. బనచకర్ల ప్రాజెక్టును ఆపేందుకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకరిస్తుంది. దీన్ని గాంధీ భవన్‌గా, రాజకీయ వేదికగా మార్చకు. అసెంబ్లీ ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం
చేయ్. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లు అని మా ఎంపీ స్పష్టంగా చెప్తే సీఎం మాత్రం రాజకీయ వేదికగా మార్చారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. బహుషా బ్యాగుల మీద ఉన్న నాలెడ్జ్.. బేసిన్ల మీద లేదని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు విమర్శించారు. బేసిన్ల మీద బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు మీద నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు రాష్ట్ర ప్రజలు చూశారు. గత కొతకాలంగా బనకచర్లను అడ్డుకోండని మేం మాట్లాడితే.. బొడిగుండుకు, మోకాలికి ముడిపెట్టినట్టుగా నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడారు. అసలు విషయాన్ని పక్కనపెట్టి సొల్లు వాగుడు వాగారు ముఖ్యమంత్రి. బేసిన్ల గురించి బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడారు. ఆయనకు బహుషా బ్యాగుల మీద మంచి నాలెడ్జ్ ఉన్నట్టుంది కానీ బేసిన్ల మీద నాలెడ్జ్ లేదని నిన్నటి పీపీటీతో స్పష్టమైపోయింది. పీపీటీ పెట్టి మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. దీంతో రాష్ట్రం పరువు పోయింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీసం బేసిక్ నాలెడ్జ్ లేకుండా ఉంటారా..? అని రాష్ట్ర ప్రజలు నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. సీఎం ఇంత అజ్ఞానంగా ఉంటాడా..? అని దేశం ముందు పరువు పోయే పరిస్థితి వచ్చింది. సీఎంకు, ఉత్తమ్‌కు కనీస జ్ఞానం లేకపోవడం ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం. రేవంత్ రెడ్డి అంతులేనటువంటి అజ్ఞానంతో, మూర్తీభవించిన మూర్ఖత్వంతో నిన్న మాట్లాడారు. విషాదం ఏంటంటే.. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్ రెడ్డి అడుగుతాడు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు.. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో ఆయనకు తెలియదు. అసలు సీఎం రేవంత్ ఏం చేస్తున్నట్లు.? బనకచర్ల మీద ఏపీ ఆరు నెలల నుంచి పని చేస్తూ.. కేంద్ర ఆర్థిక మంత్రికి ఉత్తరాలు రాస్తూ.. కేంద్ర జలవనరుల శాఖ మంత్రిని కలుస్తూ ముందుకు పోతుంటే.. సీఎం అమాయకంగా బనకచర్ల ఏ బేసిన్‌లో ఉంది అని అడుగుతున్నాడు. దీని బట్టి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైపోతోంది అని హరీశ్‌రావు అన్నారు. ÷శివంత్ రెడ్డి లాగా నేను విజ్ఞతను పొగొట్టుకునే వ్యక్తిని కాదు. రేవంత్ రెడ్డి కుసంస్కారి. సంస్కారం లేని వ్యక్తి. మాట్లాడితే సొల్లు.. ఎదుటి వారిమీద బురద జల్లడం, నోటికొచ్చినట్టు వదరుబోతు తనంతో మాట్లాడడం. మాకేమో కొన్ని ఎథిక్స్ ఉన్నాయి. క్యారెక్టర్‌తో ఉన్నాం. ఉద్యమాలు, పోరాటాల నుంచి వచ్చినోళ్లం.. నీలాగా అడ్డమైన తొక్కుళ్లు తొక్కుకుంటూ వచ్చినోళ్లం కాదు. ఈయనకు బేసిక్స్ తెలియవు.. బేసిన్స్ తెలియవు అని నేను ఉట్టిగా అనలేదు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందని సామాన్య రైతును అడిగినా, స్కూల్ పిల్లగాడిని అడిగినా.. గోదావరి మీద కట్టిండ్రు అని చెప్తరు. సీఎం రేవంత్‌కు దాని మీద జ్ఞానం లేకపోవడం శోచనీయం. రేవంత్ రెడ్డి తెలుసుకోవాల్సింది ఏందంటే.. బూతులు తెలుసుకున్నంత సులువు కాదు.. బేసిన్ల గురించి తెలుసుకోవడం. బూతులు మాట్లాడినంత సులువు కాదు.. బేసిన్ల గురించి అర్థం చేసుకోవడం రేవంత్ రెడ్డి గారు. నీ చిల్లర రాజకీయాలతో నీ అజ్ఞానాన్ని బయట పెట్టుకుని రాష్ట్రం పరువు తీశావు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

హైదరాబాద్,**జూన్19(జర్నలిస్ట్ వార్త):**
కాళేశ్వరం వంటి పెద్ద ప్రాజెక్టు నిర్మాణం కేబినెట్ ఆమోదం లేకుండా నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం కట్టారని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కేబినెట్ లో చర్చించకుండా ఏ నిర్ణయం తీసుకోలేదని, ఒక వేళ నిర్ణయం తీసుకున్న కేబినెట్ ఆమోదం
తీసుకుంటారని, తాను బీజేపీ ఎంపీగా కాకుండా నాటి మంత్రిగా చెబుతున్నానని ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. కేబినెట్ ఆమోదం లేకుండా కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టు కట్టిన సంఘటన దేశంలో ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించిన ఈటెల ఇలాంటి కీలక అంశాలపై కేబినెట్ ఆమోదం లేకుండా కేసీఆర్ ఎప్పుడు నిర్ణయాలు తీసుకోలేదని, ఆనాడు కేసీఆర్ కేబినెట్లో ఉన్న ముగ్గురు మంత్రులు ఇప్పుడు మీ సీఎం పక్కనే ఉన్నారని, అవసరమైతే వారిని అడిగితే స్పష్టంగా చెప్తారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.క్యాబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా అని ఈటెల ప్రశ్నించారు.



ఆధారాలు అన్నీ ఇస్తామని స్పష్టం చేశారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారని, ప్రతి నిర్ణయం క్యాబినెట్ రాటిఫికేషన్ జరుగుతుందనాఇ, కాళేశ్వరం అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తానని అన్నారు. మీ శాఖలో ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా క్యాబినెట్ లో పెట్టండి అని కెసిఆర్ చెప్పే వారని, ఇది నిజం కాదంటే తాను దేనికైనా సిద్ధమని ఈటెల సవాల్ విసిరారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలని, ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకుని సంపాదించడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు నిధులు నియామకాల కోసం సాగిందని, తాను జైళ్లకు పోయిన, రక్తం చిందించి పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా ? అని ప్రశ్నించారు. అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదని, జలయజ్ఞంలో ప్రాణహిత చేవెళ్ల 5 ఏళ్లలో పూర్తి చేసే ప్రాజెక్ట్ కదా ? ఎందుకు చేయలేదని నిలదీశారు.కమిషన్ త్వరగా పూర్తి చేసి అవినీతి నిగ్గు తేల్చాలని, బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుందన్నారు. బిజెపి ప్రాజెక్టులు కట్టడానికి వ్యతిరేకం కాదని, అధికారం అడ్డం పెట్టుకుని టెండర్ లేకుండా పనులు పంచుకోవడం తప్పు అని, ఎటిఎంగా మార్చుకున్న కల్చర్ ను తప్పు పడుతున్నామని స్పష్టం చేశారు. దమ్ముంటే రిపోర్ట్ మీద చర్యలు తీసుకోవాలని, కుంగి పిల్లర్లు రిపేరు చేసి నీళ్లు ఇవ్వాలని, అవినీతి చేసిన వారిని వదలపెట్టవద్దన్నారు. బనకచర్లలో కూడా తననుబంధనం చేయాలని చూస్తున్నారని, పోతిరెడ్డిపాడు పేరుతో అన్యాయంగా మన నీళ్లను తీసుకుని పోతుంటే దుర్మార్గం అని చెప్పి పులిబిడ్డలా కొట్లాడింది తానేనని, రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి జెండాకు ఎక్కింది నేను%ß%అవి ఎక్కడికీ పోవు..ఇప్పుడు బదనం చేయాలని చూస్తే ప్రజలు నమ్మరని ఈటెల స్పష్టం చేశారు.

# మెట్రో ఫేజ్2కు అనుమతివ్వండి

హైదరాబాద్,**జూన్ 19 (జర్నలిస్టు జర్నీ న్యూస్)**
మెట్రో ఫేజ్-2కు సత్వరమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో ఫేజ్-%××% అవసరం ఎంతో ఉందని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. రూ.24,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సిఎం



రేవంత్ వివరించారు. మెట్రో ఫేజ్-%××% సాకారమైతే నగరంలో రాకపోకలు వేగంగా సాగడంతో పాటురహదారులపై రద్దీ తగ్గుతుందని సుస్థిరాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్‌తో తెలిపారు. పట్టణ వ్యవహారాల శాఖ సూచన మేరకు అవసరమైన సవరణలు చేసి ప్రాజెక్టు డిపిఆర్ సమర్పించిన విషయాన్ని కేంద్ర మంత్రికి సిఎం గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××% ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచి అవసరమైన అనుమ తులు ఇప్పించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపి జితేందర్ రెడ్డి, మెట్రో ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దు

**(మొదటి పేజీ తరువాయి)**
గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు బ్లాంకెట్ ఎన్‌వోసి ఏపీ రాసివ్వాలని కోరామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలపాలన్నారు. అప్పుడే తాము బనకచర్లపై ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అని, ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు త్వరితగతిన ఆమోదాలు లభిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అనేక ప్రాజెక్టులు వేగవంతంగా నిర్మాణం చేయాలనుకున్నా.. ప్రాజెక్టులు అనుమతులు నెమ్మదిగా అవుతున్నాయని మంత్రి అన్నారు. అయితే తమ అభ్యంతరాలపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అన్ని విధాలుగా హామీ ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా మూసి పునర్జీవం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారన్నారు. తెలంగాణకు అన్యాయం జరగకుండా అన్ని విధాల చర్యలు చేపడతామని చెప్పారన్నారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంలో వీలైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# అమెరికా విద్యార్థి వీసాలు మళ్లీ షురూ..

**(మొదటి పేజీ తరువాయి)**
అయితే, ఈసారి వీసా దరఖాస్తులతో పాటు దరఖాస్తుదారుల సోషల్ మీడియా కార్యకలాపాలను తప్పనిసరిగా పరిశీలించనున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది.ఈ కొత్త నిబంధనపై విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, "ఈ సోషల్ మీడియా తనిఖీ ద్వారా మా దేశంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిని సమగ్రంగా పరిశీలించడానికి వీలు కలుగుతుంది. వీసా కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను యూఎస్ కాన్సులర్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ సోషల్ మీడియా ప్రొఫైళ్ల ప్రైవసీ సెట్టింగ్స్‌ను 'పబ్లిక్'గా మార్చుకోవాల్సి ఉంటుంది" అని తెలిపారు.
ఈ ఏడాది మే నెలాఖరు నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లలో కొత్తగా విద్యార్థి వీసాలకు దరఖాస్తు చేసుకునేవారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీ ప్రక్రియలో భాగంగా సోషల్ మీడియా ఖాతాల పరిశీలనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నందునే ఈ విరామం తీసుకున్నామని అప్పట్లో విదేశాంగ శాఖ పేర్కొంది. తాజాగా ఈ 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది.

# తెలంగాణ రైజింగ్ భేష్

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌తో తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సిఎం రేవంత్ వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సిఎం తెలియజేశారు.'తెలంగాణ రైజింగ్ 2047' ముఖ్య అంశాలను తెలియజే స్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సిఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. భారత్ ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్ యూనివర్శిటీ వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమల్లో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, టిబిఐజిసి ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని (లెటర్ ఆఫ్ ఇంటెంట్)ను పరస్పరం మార్చుకున్నారు. 1997 నుంచి -2007ల మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహారచన వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐజిసి)ను స్థాపించారు. ఈ సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపిలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సిఈఓ జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టిబిఐజిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్, పాక్ కాల్పుల విరమణలో నా జోక్యం లేదు

## మోడీ వ్యాఖ్యలతో ట్రంప్ యూ టర్న్

హైదరాబాద్**జూన్19(జర్నలిస్ట్ వార్త):**
భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చింది తానేనంటూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే పాట పాడిన ట్రంప్ నాలుక మడతేశారు. తూచ్ నేను కాదంటూ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత ప్రధాని మోదీ ఈ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేదీ లేదని తేల్చిచెప్పారు. ఈ క్రమంలో దీనిపై మరోసారి మాట్లాడిన ట్రంప్.. ఎట్టకేలకు వాస్తవాన్ని అంగీకరించారు. ఇందులో తన జోక్యమేమీ లేదని.. భారత్-పాక్ దేశాలే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చిన అనంతరం ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ మీడియా ముందుకువచ్చారు. ఈసందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. 'చాలా తెలివైన ఇద్దరు వ్యక్తులు యుద్ధాన్ని కొనసాగించకూడదని నిర్ణయించారు. లేదంటే ఆ పరిస్థితులు అణుయుద్ధానికి దారితీసేవే. ఆ రెండూ అణుశక్తి కలిగిన దేశాలు. అందుకే ఉద్రిక్తతలను పరిష్కరించుకున్నాయని పేర్కొన్నారు. అంతేగాక.. భారత్, పాకిస్థాన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందాలపై తాము పనిచేస్తున్నట్లు వెల్లడించారు. భారత్, పాకిస్థాన్ మధ్య గత నెలలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయమేమీ లేదని మోదీ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల సైన్యం చర్చలు జరిపి తీసుకున్న నిర్ణయమని, మధ్యవర్తి ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాను స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకే ఫోన్‌లో చెప్పానని మోదీ తెలిపారు. తమ వ్యవహారాల్లో ఇతరుల జోక్యాన్ని భారత్ ఎన్నటికీ అంగీకరించబోదని స్పష్టం చేశారు.

# రాహుల్ ఒత్తిడి వల్లే కేంద్రం కులగణన

## మంత్రి పొన్నం ప్రభాకర్.. గాంధీభవన్‌లో రాహుల్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్,**జూన్19(జర్నలిస్ట్ వార్త):** రాహుల్‌గాంధీ ఒత్తిడి మేరకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణనకు ఒప్పుకొని గెజిట్ విడుదల చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాబోయే తరానికి రాహుల్‌గాంధీ ఒక దిక్సూచి లాంటి వారని ఆయన కొనియాడారు. గాంధీభవన్‌లో గురువారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో పార్టీ నేతలు, కార్యకర్తలు రాహుల్‌గాంధీ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. భారీ కేక్‌ను కట్ చేసి.. బాణా సంచా కాల్చుతూ సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించిందని చెప్పారు.దేశ ప్రజల హితం కోసమే రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేశారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. నిజాయితీ, ధైర్యం, రాజ్యాంగ విలువలతో ముందడుగేస్తూ.. సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా నిలుస్తోన్న ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అని టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీ జన్మదినం.. ఆయనకు ఆరోగ్యం, ఆయుష్షు, మరిన్ని విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## విద్యుత్ మరమ్మతు పనులు చేస్తుండగా విద్యుత్ సరఫరా

### -లైన్ మెన్ కు తీవ్రగాయాలు




**పర్వతగిరి/జూన్20(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని జమాల్ పురం లో లైన్ మెన్ బాధావత్ బాలు గురువారం విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ సరఫరా అవడంతో షాక్ గురయ్యాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. కాగా, బాలు పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

# వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా

### -కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**కూసుమంచి/జూన్19(జర్నలిస్ట్ వార్త):** వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం గత మూడు నాలుగు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని మరో రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నర్సింహుల గూడెం, పూరియా తండా, చింతల తండాలో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోచారంలో అంతర్గత సీసీ రోడ్లకు, కూసుమంచిలో అంతర్గత సీసీ రోడ్లకు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కూసుమంచి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో గతపాలకుల



సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, గడిచిన ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు



పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ఖమ్మం/జూన్19(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్




ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమానికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి/జూన్20(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీఎస్ ఎస్ పర్వతగిరి, చౌటపల్లి, గుంటూరు పల్లి, ఏనుగల్, కొంకపాక, అన్నారం విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ విచ్చేసి విద్యార్థులకు బుక్స్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004,2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని




త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు "భారత్ జోడో యాత్ర" పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే నన్నారు. భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,యువ కిశోరుడు,రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్ కుమార్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, సర్వర్, చల్లా వెంకన్న, బోట్ల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు నూనె మణికంఠ, లోకేష్, రంజిత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని రేషన్ దందా

### వైరాలో 145 రేషన్ బియ్యం పట్టివేత




**వైరా/జూన్19(జర్నలిస్ట్ వార్త):** వైరా నియోజవర్గం పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ ఖమ్మం జిల్లాలో రేషన్ దందా కొనసాగుతూనే ఉంది లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని వ్యాపారులు విక్రమించడంతో రేషన్ మాఫియా కొనసాగుతుంది వైరా పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై ఎస్సై పి రామారావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న 145 క్వింటాల రేషన్ బియ్యం పోలీసులు పట్టుకున్నారు కల్లూరు నుండి గజ్వేల్ కు ఏపీ 29 టి ఏ7032 నెంబర్ గల లారీలు అక్రమంగా రేషన్ సన్నబియ్యాన్ని తరలిస్తున్నారు అయితే విశ్వసనీ సమాచారం మేరకు గురువారం ఉదయం వైరా పోలీసులు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో అక్రమంగా వేసిన బియ్యం తరలిస్తుండగా లారీ పట్టుబడింది లారీలోని 290 బ్యాగులు ఉన్న 145 క్వింటాల బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు అక్రమంగా బియ్యాన్ని రవాణా చేస్తున్న లారీ ని పోలీసులు సీజ్ చేశారు లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విస్తారిస్తున్నారు

## చుండ్రుపట్ల గ్రామంలో పర్యటించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు/జూన్19(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని చుండ్రు పట్ల గ్రామంలో గురువారం సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు సండ్ర వెంకట వీరయ్య పర్యటించి పలువురు కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా గ్రామానికి చెందిన బి. ఆర్. యస్ పార్టీ నాయకులు నెల్లూరి రామభద్రయ్య- రమాదేవి దంపతుల కుమారుడు రమేష్ బాబు వెడ్స్ అనిత చౌదరిలు ఇటీవల వివాహం జరగగా వారిని దీవించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొక్క వెంకటేశ్వరరావు కంటికి శస్త్ర చికిత్స చేయించుకున్న తెలుసుకున్న సండ్ర వారి ఇంటికెళ్లి యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు. ఇటీవల ప్రమాదానికి గురైన పైళ్ళ. మోహన్ రావు గృహానికి వెళ్లి ప్రమాదం జరిగిన విధానం అడిగి తెలుసుకుని పరామర్శించి తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల తల్లాడ దగ్గర జరిగిన ప్రమాదంలో మృతి చెందిన తండ్రి కొడుకులు కొత్తపల్లి. రాంబాబు, క్రిశాంత్ ల చిత్రపటాలకు నివాళులర్పించి తగు న్యాయం జరిగే విధంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జెడ్పీటిసి కట్టా అజయ్ కుమార్, కల్లూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్, బి.ఆర్.యస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని శ్రీను, పార్టీ నాయకులు దొడ్డపునేని రవి, వల్లభనేని రవి, గోసు రమణయ్య, నెల్లూరి పుల్లయ్య, తన్నీరు శ్రీనివాసరావు, పైళ్ల రామారావు, నెల్లూరి లోకేశ్వరావు, గొల్లమందల వెంకటేశ్వర్లు, అంజారావు, పరిగడుపు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఇనపనూరి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి/జూన్19(జర్నలిస్ట్ వార్త)** : పర్వతగిరి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భారతదేశానికి జోడోయాత్ర




ద్వారా దేశాన్ని చుట్టుముట్టి ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ద్వారానే మేలు జరిగే కార్యక్రమాలు తీసుకొచ్చేందుకు జాతీయ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నో కార్యక్రమాలు చేసిన నాయకుడఅని అన్నారు. రాహుల్ గాంధీ ప్రతిక్షణం ఈ దేశం బాగు కోసం, రాష్ట్ర బాగు కోసం పనిచేసే నాయకుడని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో మా ప్రజా నాయకుడు కేఆర్ నాగరాజు నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కుసం రామచందర్, సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు సునీల్ రావు, మైనారిటీ మహిళా నాయకురాలు ఎండి సుల్తానా, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,వివిధ హోదాలో పనిచేస్తున్న పార్టీ శ్రేణులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి/జూన్19(జర్నలిస్ట్ వార్త):** దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు అలింకో వారి సహాయంతోదివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణిశిభిరాన్ని జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటవాలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామని అన్నారు. జైపాల్ రెడ్డి దివ్యాన్ గుడు అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. అలీంకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు, మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణ లి భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాన్గులకు ఉప కరణాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,డిడబ్ల్యూఓ మల్లేశ్వరి, ఆలిం కో ప్రోస్టేటిక్ అండ్ ఆర్థోటిస్ట్ రష్మీ రాజన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.





# ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

## ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్ లపై చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేయాలి







**సత్తుపల్లి/జూన్19(జర్నలిస్ట్ వార్త):** ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్ లపై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని కిరణ్ కుమార్ ఆవేదన వ్యక్తిత్వం చేశారు. గురువారం వారు మాట్లాడుతూ తమకు అన్యాయం జరిగింది న్యాయం చేయాలంటూ సాక్షాత్తు బాధితులు ఫిర్యాదు చేసిన జిల్లా ఉన్నతాధికారులు అంటీ మూట్ట నట్లు వ్యవహరించడం ఏంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. బాధితులు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంపై ఆంతర్యం ఏంటని మండిపడుతున్నారు. వివరాలలోకి వెళితే గత నెలలో సత్తుపల్లి పట్టణంలో ఆల్ఫా స్కానింగ్ సెంటర్, బాలాజీ నర్సింగ్ హోమ్ పై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ గర్భిణీ భర్త కిరణ్ కుమార్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. అయితే అధికారులు ఇప్పటివరకు ఆసుపత్రి పై గాని స్కానింగ్ సెంటర్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఉన్నతాధికారులను పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కొన్ని నెలలుగా సత్తుపల్లి కొన్ని ప్రైవేట్ ఆస్పత్రిలలో వైద్యం వికటించి రోగులు మరణించడం జరిగింది. ఆ తరువాత వెంటనే స్కానింగ్ సెంటర్లో తప్పుడు రిపోర్టులతో రోగులు ఇబ్బందులు పడడం జరిగింది. ఆస్పత్రులు స్కానింగ్ సెంటర్ వద్ద కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే.తమకు అన్యాయం జరిగిందని ఓ గర్భిణీ భర్త లిఖితపూర్వకంగా ఆల్ఫా స్కానింగ్, సెంటర్ లలిత కుమారి ఆసుపత్రిల పై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడంలో జిల్లా ఉన్నతాధికారులు వెనకడుగు వేయడం వెనక ఉన్న మర్మం ఏమిటని ప్రజాస్వామ్యవాదులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే అల్పా స్కానింగ్ సెంటర్, లలిత కుమారి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా ఉన్నతాధికారులపై మానవ హక్కుల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలుపుతున్నారు. ఈ విషయమై జిల్లా వైద్య శాఖ అధికారిని కళావతి నీ వివరణ కోరగా తమ ఎంక్వయిరీ చేసి నోటీసులు ఇచ్చామని చెప్పారు. బాధితులకు ఈ విషయంలో ఎటువంటి సమాచారం లేకపోగా పత్రికలలో వార్తలు వచ్చిన మరుసటి రోజు డిప్యూటీ డిఎంహెచ్ఓ స్కానింగ్ సెంటర్ ను సందర్శించారు. బాధితుల ఫిర్యాదు అనంతరం స్కానింగ్ సెంటర్, ఆసుపత్రులపై ఎటువంటి విచారణ జరగకుండానే విచారణ జరిపామని ఉన్నతాధికారిని తెలపడం వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దం గా నిలుస్తుంది. ఇకనైనా సత్తుపల్లి ప్రైవేట్ ఆస్పత్రులు మరియు స్కానింగ్ సెంటర్ల పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. రాబోయేది వర్షాకాలం కనుక విష జ్వరాలు ప్రబలే సమయం కనుక జిల్లా వైద్య అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సరైన వైద్యం ప్రజలకు అందేలా చేయాలని కోరుతున్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం నిరంతరం కృషి

**సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు కొనసాగింపు**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు అమలు చేయాలని పోరాటాలు కొనసాగిస్తాం**

**భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్**











**ధర్మసాగర్/జూన్19(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని మల్లక్ పల్లి గ్రామానికి చెందిన గిన్నారపు మహేందర్ వృత్తి రీత్యా తాపీ మేస్త్రి అంచలంచెలుగా ఎదుగుతూ భవన నిర్మాణ కార్మిక రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్మికుల సమస్యల పరిష్కార దిశగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అనేక పోరాటాలు చేస్తున్నడంతో రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ప్రకటించింది ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగింది బుధవారం జర్నలిస్ట్ వార్త రిపోర్టర్ తో మాట్లాడుతూ,రాష్ట్రంలో1996 చట్టం వచ్చి ఎండ్లు గడుస్తున్న కార్మికులకు అందని సంక్షేమ పథకాలు ఉపాధి, కనీస వేతనల చట్టాన్ని నిర్వీర్యం చేసిన గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏండ్లు గడుస్తున్న కదలని పైల్ లు గత ప్రభుత్వాలు అమలు చేయలేని పైల్ లని నేటి ప్రభుత్వాలు కూడా ఇదే తంతును కొనసాగిస్తున్నాయి అన్నారు కార్మికుల ఆశలు అరిహాశాలు గా మారాయి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర గడిచిన అందని ద్రక్షలా వుంది.అపిసుల చుట్టూ తిరుగుతూ అలసి పోతున్న లబ్ధి దారులు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న పైల్ లని వెంటనే లబ్ధి దారులకి అందే విధంగా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వినియోగం చేస్తున్న వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డు లో వున్న వేల కోట్ల రూపాయలనీ పరీక్ష ల పేరిట గత ప్రభుత్వాలు చేసిన తప్పిదమే నేటి ప్రభుత్వాలు చేస్తున్నవి సంక్షేమ బోర్డు కి చైర్మన్ లేడు గత 11సంవత్సరాలు గా వారి ఇష్ట రాజ్యాంగ మారింది కరోనా కష్ట కాలం లో బోర్డు లో నుండి వేల కోట్ల రూపాయలని దుర్వినియోగం చేసింది కార్మికులకు అందలిసిన సంక్షేమ పథకాలు నేటికీ కూడా అమలు కి నోచుకోలేదు ఇన్ని పరీక్ష ల పేరిట ఏ ఒక్క కార్మికుడికి అయినా న్యాయం జరిగిందా ఒకవేళ అలా జరిగితే అధికారికంగా వెల్లడించగలరు కార్మికుల సొమ్మును వృథా చేస్తే మీకు పుట్టగతులు ఉండవనే విషయం గుర్తుంచుకోండి ఇప్పటికైనా కార్మికుల పేరిట పరీక్ష లని ఇంకా ఏ ఇతరేతర కార్యక్రమాలని నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం

రెక్కాడితే గానీ డొక్కా నిండని కార్మికులు పొద్దంతా పని చేసుకుని చాలి చాలని బతుకులతో అర్ధకాలి తో కొట్టుమిట్టాడుతూ కుటుంబాన్ని ఒక వైపు పిల్లల్ని ఒక వైపు వృత్తి నీ ఒక వైపు కుటుంబాన్ని నడిపించే పెద్దదిక్కు చనిపోయి కార్మికుల సంక్షేమానికి ఒక అండా వుంది అని నమ్ముకొని పూర్తి భరోసా ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమ పథకాల కోసం ఏళ్ల తరబడి ఆపిసుల చుట్టూ తిరుగుతూ విసికిపోయిన లబ్ధి దారులు ఎందరో ....లెక్కల్లో చెప్పలేము ఇన్ని రోజులు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క ఇన్ని రోజులు కార్మిక లోకానికి ఒక మంత్రి కూడా లేదు ఇప్పుడు ప్రభుత్వం స్పందించి మంచి నాయకుణ్ణి కార్మిక శాఖ మంత్రి గా వివేక్ వెంకట స్వామి గారిని నియమించడం మా కార్మిక లోకానికి ఎంతో శుభ సూచకం మంత్రి గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న దినాల్లో కూడా మా కార్మికుల పక్షాన నిలిచి మా సంక్షేమానికి పెద్దపీట వేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల డిమాండ్ చేశారు

# గ్రామాభివృద్ధి తోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం

## -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి/జూన్19(జర్నలిస్ట్ వార్త):** గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొలను పల్లి,ఆరెగూడెం, కేశపురం, తిరుమలాయపల్లి,కొండూరు గన్నారం, పోతిరెడ్డిపల్లి, కాట్రపల్లి,కిష్టాపురం, వెంకటేశ్వర పల్లి, సన్నూరు, ఊకల్,కొండాపురం, జగన్నాధపల్లి,మహబూబ్ నగర్, బంధనపల్లి, కొత్తూరు,పేరికెడు గ్రామాలలో ఒక కోటి 97 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామాలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు.అనంతరం కొండూరు గ్రామంలో ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జా టో త్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, టి కృష్ణమాచార్యులు,నంగునూరి అశోక్, ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు,పెండ్లి మహేందర్ రెడ్డి,భూక్యా సమ్మయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం



**తల్లాడ/జూన్19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనిమియా అనే వ్యాధి వంశపారంపర్యంగా సంక్రమిస్తుంది కావున ఈ వ్యాధిని నిర్మూలించడంలో ముఖ్యంగా రక్తసంబంధీకుల మధ్య వివాహాలను ప్రోత్సహించవద్దు అదేవిధంగా మేనరికం వివాహాలను కూడా అరికట్టాలని తెలియజేశారు సాధారణంగా రక్త కణాలు గుండ్రంగా ఉంటాయని వాటి యొక్క జీవితకాలం 120 రోజులు వరకు ఉంటాయని తెలియజేసి అదే సికిల్ సెల్ వ్యాధి ఉన్నట్లయితే వారి యొక్క రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉండి ఒక రక్తకనం ఇంకొక రక్తకనంతో కలిసి ప్రయాణం చేసేటప్పుడు ఒకదానికొకటి కోసుకొని విచ్ఛిన్నం కావటం జరుగుతుంది .సికిల్ సెల్ వ్యాధి ఉన్న వారిలో ఎర్ర రక్తకణాల జీవితకాలం కేవలం 20 నుంచి 30 రోజుల వరకు మాత్రమే ఉంటుంది. కాబట్టి ఈ వ్యాధిని అరికట్టాలి అంటే వివాహానికి ముందే యువతి యువకులు రక్తపరీక్షలు చేయించుకున్నట్లయితే ఈ వ్యాధి యొక్క క్యారియర్స్ ను ముందుగానే గుర్తించవచ్చు. ఒక క్యారియర్ ఇంకొక క్యారియర్ తో వివాహం చేసుకున్నట్లయితే వారికి పుట్టబోయే సంతానం తప్పకుండా ఈ యొక్క సికిల్ సెల్ వ్యాధితో పుడతారు . కావున ఈ సికిల్ సెల్ వ్యాధి ఉన్నవారికి తరచుగా రక్తం ఎక్కించవలసి ఉంటుంది .కాబట్టి ఆరోగ్యవంతులు రక్తదానం చేయటం వల్ల ఇటువంటి వారికి రక్షణ లభిస్తుంది .ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ హెల్త్ సూపర్వైజర్స్ పెద్ద పుల్లయ్య, కమల భద్రమ్మ వైద్య సిబ్బంది రాజశ్రీ ,రాజకుమార్, సంజీవ్ కుమార్ ,ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాయి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# చిట్టెమ్మ చిత్రపటానికి పూలమాలు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ/జూన్19(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో ఇంజ చిట్టెమ్మ దశ దిన కార్యక్రమానికి గురువారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్,కటికి కిరణ్, గోవింద్ శ్రీను, రాయల నాగేశ్వరరావు,బొడ్డు వెంకటేశ్వరరావు, సామినేని రామప్పరావు, భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలను పరిశీలించిన నోడల్ అధికారి చైతన్య




**రాయపర్తి/జూన్19(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తిరుమలాపల్లి, కొండూరు, బురహాన్ పల్లి,కాట్రపల్లి, కొలనుపల్లి,పోతిరెడ్డిపల్లి,కిస్టాపురం, మొరిపిరాల,సన్నూరు, మైలారం, రాయపర్తి, జగన్నాధపల్లి,ఊకల్, కొత్తూరు,బందనపల్లి, హౌసలకుంట తండా గ్రామాలలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ భూగర్భ జల సంరక్షణ పనులు జలసంచాయి- జల బాగీరది కార్యక్రమంలో భాగంగా నేషనల్ వాటర్ మిషన్ వరంగల్ జిల్లా నోడల్ ఆఫీసర్ డీ చైతన్య గురువారం సందర్శించారు.ఇంకుడు గుంతలు, ఫారం పాండ్ లు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు, ఇతర నీటి నిల్వ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో కుమార్ గౌడ్,ఈసీ ప్రవీణ్, ఏటీఏ సురేష్, సుధాకర్, టి ఏ లు కిషన్ రెడ్డి, వెంకన్న, యాకూబ్, సందీప్, పంచాయితీ కార్యదర్శి లు వినోద్,విజేందర్,రాజు,మహేందర్,అంబేద్కర్,రాకేష్, ఆస్మా,రాధిక,వెంకటేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు యాకలక్ష్మి,సుధాకర్ కవిత, అరుణ, సృజన, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ భూమీ ఆక్రమణ

## - రైతుల ఆందోళన





**రాయపర్తి/జూన్19 (జర్నలిస్ట్ వార్త):** రిజర్వాయర్ భూమిని ఆక్రమించుకోవడంతో రైతులు ఆందోళన చేసిన సంఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బందనపల్లి గ్రామంలోని ఆకేరు వాగు సమీపంలోని రిజర్వాయర్ సేఫ్టీ వాలు ను తొలగించి గ్రామానికి చెందిన కాసు కుమార్ పంట భూమిగా మార్చి ఆక్రమించుకున్నాడని పలువురు రైతులు తెలిపారు.తమ పంట పొలాలకు వెళ్ళాలంటే ఎలా వెళ్ళాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైజర్వయర్ ను అనుకొని దాదాపు వంద ఎకరాల సాగు భూములు ఉన్నాయని తమ పొలాలకు వెల్లె దారిని ఆక్రమణకు గురి కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని అన్నారు.రిజర్వాయర్ భూమి ని ఆక్రమించుకున్న వ్యక్తి పై అధికారులు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిక్క ఏసోబు, లూనావత్ రాములు,లునావత్ తిరుపతి, డెక్క నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వేలేరు/జూన్19(జర్నలిస్ట్ వార్త):**వేలేరు మండలం పీచర గ్రామంలో 50లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి సిసి రోడ్డును ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు. పీచర గ్రామానికి త్వరలోనే మరో 50లక్షల రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కచ్చితంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు. త్వరలోనే మరో 25ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. పీచర గ్రామానికి మల్లన్న గండి ఎత్తిపోతల ద్వారా వచ్చే యాసంగి నాటికీ సాగు అందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ తహసీల్దార్, ఎంపీడివో, ఏఈ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**రాయపర్తి/జూన్19(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని శివరామపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెడుపాక వెంకట్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చెడుపాక అబ్బాస్,చెడుపాక సత్య, సుధాకర్ అఖిల్,విజయ్,వంశీ సాయి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఏర్పాటు



**వేంసూరూ/జూన్19(జర్నలిస్ట్ వార్త):**వేంసూరులో మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గం టిడిపి పరువేక్షికులు కేతినేని హరీష్ గురువారం మాట్లాడుతూ మండలంలోని 15 పంచాయితీల్లో గ్రామశాఖ బాధ్యులు సమక్షంలో బొంతు భాస్కరరావు అధ్యక్షతన మండల కమిటీ ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా భీమిరెడ్డి మురళీరెడ్డి,కార్యదర్శి గా మోరంపూడి సుబ్బారావు, ఉపాధ్యక్షుడి గా మోరంపూడి చంద్రశేఖర్,సహాయ కార్యదర్శిగా సాంబారు సత్యనారాయణ,కొప్పుల సరోజిని మరియు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పాలస్తీనా, ఇరాన్ ప్రజలపై జరుగుతున్న మారణ హెూమాన్ని ఆపాలి

**అమెరికా సామ్రాజ్య వాదం, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలి**

**వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా**



**హనుమకొండ/జూన్19(జర్నలిస్ట్ వార్త) :** పాలస్తీనా, ఇరాన్ ప్రజలపై సామ్రాజ్యవాద అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హెూమాన్ని, దాడులను ఆపి శాంతిని నెలకొల్పాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు రాగుల రమేష్, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఆర్.ఎస్.పి జిల్లా నాయకులు కౌడగాని శివాజీ లు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ(ఎంఎల్), ఆర్.ఎస్.పీ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాలస్తీనా, ఇరాన్ దేశాలపై ఇజ్రాయిల్ దేశం చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని నిరసన ధర్నా చేపట్టాయి. ఈ నిరసన ధర్నాకు సిపిఐ నాయకులు తోట బిక్షపతి, సిపిఐ(ఎం) నాయకులు వెంకట్ ల అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు రాగుల రమేష్, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు దయాకర్, ఆర్.ఎస్.పీ జిల్లా నాయకులు శివాజీ లు పాల్గొని మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద మద్దతుతో 20 నెలలుగా ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాపై, ఈ మధ్య కాలంలో ఇరాన్ పై చేస్తున్న యుద్ధోన్మాద మారణ హెూమం దారుణమని, ఈ దాడుల వలన పాలస్తీనాలో 55 వేల మందిని ఇజ్రాయిల్ సైన్యం చంపడం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. జాతుల సమస్య, ప్రాంతాల సమస్య అణు యుద్ధాలకు దారి తీయకుండా చర్చల ద్వారా పరిష్కరింపబడాలని, అందుకు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు వచ్చి నోరు విప్పి అమెరికాతో, ఇజ్రాయెల్ తో మాట్లాడి శాంతి చర్చల వైపు నడిపించాలని హితవు పలికారు. ఇజ్రాయెల్ దాడులను ఆపాలని ఐక్య రాజ్య సమితి కోరినప్పటికీ కూడా ఆ విషయాన్ని ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టడం చూస్తుంటే అమెరికా సామ్రాజ్యవాద వత్తాసు ఇజ్రాయిల్ కు ఉండడమే ప్రధాన కారణమని, ఈ సమస్య మూడు దేశాల మధ్య సమస్య కాదని, ప్రపంచ సమస్యను అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు సన్నిహితున్ని అని చెప్పుకునే మోడీ పాలస్తీనా, ఇరాన్ లపై ఇజ్రాయిల్ దాడులను ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండ సదాలక్ష్మి, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, భాషబోయిన సంతోష్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి,వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, సిపిఐ (ఎం) జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి, గుగులోత్ వీరన్న, లింగయ్య, తిరుపతి, సిపిఐ(ఎంఎల్), ఆర్.ఎస్.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో
# ఆద్యంతం, ఉత్సాహభరితంగా సాగిన బడిబాట





**ధర్మసాగర్/జూన్19(జర్నలిస్ట్ వార్త):**
ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 జూన్ నుండి మొదలు 19 జూన్ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిభావంతంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారంగా తల్లిదండ్రుల సమావేశాలు, విద్యార్థుల ప్రవేశం కోసం ఇంటింటి ప్రచారం ,స్థానిక విద్యాభిమానులతో సమావేశాలు ,గ్రామసభలు, ర్యాలీలు, నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్వాగత సంబరాలు, లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ,సహిత విద్య ,బాలిక విద్య దినోత్సవ సందర్భంగా సెమినార్లు తో పాటు ,ముగింపు రోజైన గురువారం నాడు విద్యార్థులకు క్రికెట్ ,సాఫ్ట్ బాల్ లాంటి టీం గేమ్స్ తో పాటు ఇండోర్ గేమ్స్, ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ నిర్వహించి వీటన్నిటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన బీర సతీష్ పదివేల విలువచేసే స్పోర్ట్స్ టీషర్టులను విద్యార్థులకు వితరణ చేశాడు. గత 15 రోజులలో ఇంచార్జ్ ప ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ ఆధ్వర్యంలో, ఉపాధ్యాయ బృందం చక్కటి సమన్వయంతో చేస్తున్న కృషి వల్ల గతంలో ప్రైవేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులు కూడా ఈ పాఠశాలలో ప్రవేశం పొందుతున్నారని ఉపాధ్యాయులంతా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఎడ్యుకేషన్ గ్యారెంటీ ఇస్తున్నారని ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ మమత తెలియజేశారు.

## సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**వేలేరు/జూన్19(జర్నలిస్ట్ వార్త):**
వేలేరు మండలంలోని పీచర గ్రామ శివారులోని 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత శాఖ అధికారులతో కలిసి మాజీఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ 132/33 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం తుది దశకు చేరుకుందని అన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం ఆగస్టు 15నాటికీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూ 23కోట్ల 76లక్షల వ్యయంతో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా వేలేరు, పీచర, నారాయణగిరి, మల్కాపూర్, మల్లికుదర్లతో పాటు కొత్తగా మంజూరు అయిన లింగంపల్లి, కొండాపూర్ సబ్ స్టేషన్లకు మెరుగైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల పరిధిలో ఇక లో ఓల్టేజ్ సమస్య ఉండదని అన్నారు. ఇక్కడే 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టడానికి త్వరలోనే మంజూరు తీసుకువస్తానని వెల్లడించారు. త్వరలోనే 132/33 కేవి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం మరియు 220/132 కేవి సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో చేయించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈప్రాంత రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవకాశం ఉంటుందని, ఇందుకోసం అవసరమైతే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి 220/132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణానికి మంజూరు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని నారాయణగిరి నుండి వేలేరుకు మార్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, డి ఇ సంపత్ రావ్, ఎ డి ఇ రాజేశ్వర్ రావ్, ఎ ఇ కుమారస్వామి,తహసీల్దార్,హెచ్ కోమి, ఎంపీడివో లక్ష్మీ ప్రసన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూడదు

**లబ్ధిదారులకు వెంటవెంటనే బిల్లులు అందించాలి -సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఎం ఎల్ ఎ కడియం శ్రీహరి**



**వేలేరు/జూన్19(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లబ్ధిదారులకు వెంట వెంటనే బిల్లులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు.గురువారం వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల వద్దకు స్వయంగా వెళ్లి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని ఇళ్లకు సాంకేతిక సమస్యల కారణంగా బిల్లులు రావడం లేదని లబ్ధిదారలు ఎమ్మెల్యే కడియం దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి లబ్ధిదారులకు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు పరువేక్షించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నాదృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని మీకు బిల్లులు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ అధికారులు, తహసీల్దార్ హెచ్ కోమి,ఎంపీడివో లక్ష్మీ ప్రసన్న ఎ ఇ హౌజింగ్ డి ఇ సిద్ధార్థ నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కత్తి సంపత్, మల్లికార్జున్, బిల్లా యాదగిరి, రాజిరెడ్డి రాంగోపాల్ రెడ్డి రవీందర్ యాదవ్, అశోక్,, సంపత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనకరత్నం మరణం అంబేద్కర్ యువజన సంఘానికి తీరని లోటు

**అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి**



**నెక్కొండ/జూన్19(జర్నలిస్ట్ వార్త):**కనకరత్నం మరణం అంబేద్కర్ యువజన సంఘానికి తీరని లోటఅని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. గురువారం నెక్కో%శీ%డ మండల చంద్రుగొండ గ్రామశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక ఆర్గనైజింగ్ గేమ్స్ సెక్రెటరీ, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు, అంబేద్కర్ విగ్రహ దాతలో ప్రముఖుడు అయినటువంటి మా%శీ%కాల కనకరత్నం కు స్థానిక అంబేద్కర్ భవనంలో సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి హాజరై కీర్తిశేషులు కనకరత్నం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ కనక రత్నం మరణం అంబేద్కర్ యువజన సంఘానికి తీరని లోటని, కనక రత్నం జనవరి 26,1992 సంఘ ప్రారంభం నుండి నేటి వరకు సంఘంలో సభ్యత్వం తీసుకొంటూ, తన వంతుగా సంఘ సామాజిక కార్యక్రమాలలో ఆర్థిక సహకారంతో ప్రోత్సహించేవాడు, వృత్తిరీత్యా సి ఎస్ ఐ కరీంనగర్ డయాసిస్ లో రెవరెండ్ పాస్టర్ గా చేరి తన వృత్తి ధర్మ%శీ%తో ఉన్నత స్థాయికి ఎదిగాడని, పాస్టర్ వృత్తిలో తనదైన శైలిలో అనేక హెూదాలను అధిరోహిస్తూ, అంబేద్కర్ ఆలోచన విధానాలకు గౌరవం ఇస్తూ ఉండేవాడని, భారత రాజ్యాంగం పట్ల అపారమైన గౌరవం చట్టంపై అవగాహన పెంచుకొని అంబేద్కర్ యువజన సంఘాన్ని ప్రోత్సహిస్తూ ఉండేవాడని, తను ఎంత బిజీగా ఉన్నా సంఘ భాగోగులు,సంఘ ప్రతిష్టత, సంఘ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వాడని, యువజన సంఘం ఐక్యత కోల్పోకూడదని,సామాజిక చైతన్య దిశగా ప్రయాణించాలని గ్రామాభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలమని భావించేవాడని, సంఘానికి తగు సూచనలు,సలహాలు ఇస్తుండేవాడని, ప్రతి యువకుడు చట్టానికి లోబడి ఉండాలని, రాజ్యాంగ కల్పించిన హక్కులు తెలుసుకొని లబ్ధి పొందాలనే వాడని, తన మరణం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని, యువజన సంఘం యొక్క సహకారం తన కుటుంబానికి ఎల్లవేళలా ఉంటుందని, సంఘం తరఫున సంఘటితంగా సభ్యులంతా ఘన నివాళి అర్పిస్తూ, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మాజీ అధ్యక్షులు మా%శీ%కాల కర్ణాకర్, వీరస్వామి బాకీ బిక్షపతి, ప్రవీణ్ కుమార్, మాజీ సలహాదారులు మా%శీ%కాల చేరాలు, సీనియర్ సభ్యులు మా%శీ%కాల ఆనందం, బాబు,కొమ్ముల చిన్నారి, సభ్యులు మాంకాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు

**ట్యాపింగ్ సమాచారం ఆధారంగా వరుస ప్రశ్నలు**

హైదరాబాద్,: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. నాలుగోసారి ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. 2023 నవంబర్ 15న 600 మంది ఫోన్లు ట్యాప్‌పై ప్రభాకర్ రావును సిట్ ఆఫీసర్లు విచారించారు. ఇప్పటి వరకు ఎవరెవరి ఫోన్లు ట్యాప్ జరిగిందనే దానిపై ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇచ్చిన స్టేట్‌మెంట్లపై సుదీర్ఘంగా మూడు సార్లు విచారణ జరిపి ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు.

## ఉరి వేసుకుని ఒకరు మృతి



**ధర్మసాగర్/జూన్19 (జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ధర్మపురం గ్రామంలో బుధవారం కొయ్యాడా శిరీష 24 ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గురువారం మధ్యాహ్నం అందాజా 11:30 గంటల సమయంలో ధర్మపురం గ్రామానికి చెందిన కొయ్యడ శిరీష భర్త అనిల్ కుమార్ వయస్సు 24 సంలు వృత్తి వ్యవసాయం అనే వివాహిత మానసిక సమస్యలతో బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని చనిపోయినదని ఆమె తండ్రి దామర చంద్రమౌళి %=/శీ% ఈరవెన్ను గ్రామం,పాలకుర్తి మండలం,జనగాం జిల్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది